



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

బుధవారం,
మే 21, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


## ఏ నెలలో ఏ పథకమో చెబుదాం

### అప్పుడు మన విశ్వసనీయత పెరుగుతుంది

### ఒకే విడతలో 'తల్లికి వందనం' జమ చేస్తాం

### ఆర్థికంగా ఇబ్బందులున్నా తగ్గేది లేదు

### పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంపై

### మంత్రులు వినూత్నంగా ఆలోచించాలి: బాబు

అమరావతి: రాష్ట్రంలో సంక్షేమ పథకాలకు సంబంధించిన వార్షిక కేలెండర్‌ను వీలైనంత త్వరగా విడుదల చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు.. ఏ నెలలో ఏ పథకం అమలు చేస్తామో చెబితే ప్రజల్లో ప్రభుత్వంపై విశ్వసనీయత మరింత పెరుగుతుందన్నారు. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులున్నా 'తల్లికి వందనం' కింద ఒకే విడతలో తల్లుల ఖాతాలో నిధులు జమ చేసి తీరతామని స్పష్టం చేశారు. మంగళవారం





## ఎవరి పనితీరు ఏంటో నివేదికల్లో ఉంది

- వాటి ఆధారంగా పార్టీ ముందుకెళ్తుంది: సీఎం రేవంత్‌రెడ్డి
- వ్యవహారశైలి మార్చుకోవాల్సిన వారు వెంటనే మారితే మంచిది
- మీ అవసరాలు, బాధలు కూడా వినేందుకు సిద్ధంగా ఉన్నా
- నాగర్‌కర్నూల్, మెదక్, మల్కాజ్‌గిరి పరిధిలోని కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో భేటీ

హైదరాబాద్: అధికార పార్టీ ఎమ్మెల్యేలుగా మీ ఆలోచనలేంటో చెప్పాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. ఎమ్మెల్యేలకు ఉన్న ప్రజాసంబంధ అవసరాలు, బాధలు వినేందుకు కూడా తాను సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. ఎమ్మెల్యేలతో ముఖాముఖిలో భాగంగా మంగళవారం జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఆయన నాగర్‌కర్నూల్, మెదక్, మల్కాజ్‌గిరి పరిధిలోని కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో సమావేశమయ్యారు. అయితే, గతంలో మాదిరి కాకుండా ఈసారి ఒక్కో ఎమ్మెల్యేతో విడివిడిగా భేటీ అయినట్టు తెలిసింది. ప్రతీ ఎమ్మెల్యేతో 10%-%15 నిమిషాలపాటు మాట్లాడిన రేవంత్.. ఎమ్మెల్యేల అభిప్రాయాలను వినడంతోపాటు వారికి దిశానిర్దేశం చేసినట్లు తెలుస్తోంది. విశ్వసనీయ సమాచారం ప్రకారం... ముఖాముఖి

- మిగతా 2వ పేజీలో



## మరో నాలుగైదు రోజుల్లో రుతుపవనాలు!

### కేరళను తాకనున్న నైరుతి రుతుపవనాలు

### ఈసారి సాధారణం కంటే అధిక వర్షపాతం

2లో



## ఐఎస్ఐ ఏజెంట్ జ్యోతి మల్హోత్రా!

### ఇండియన్ అండర్‌కవర్ ఏజెంట్లను గుర్తించే యత్నం

### అస్త్రంగా వాడుకున్న పాక్ నిఘా సంస్థ

### దర్యాప్తు ముమ్మరం చేసిన అధికారులు



## కఠిన సవాళ్లు ఎంచుకుంటేనే ఉన్నత శిఖరాలు

### ఇక ప్రభుత్వ ఫలితాలపై పత్రికా ప్రకటనలు

### టెన్త్ టాపర్ల సన్మాన కార్యక్రమంలో మంత్రి లోకేశ్

### మంత్రి లోకేశ్‌తో సన్మానం ఊహించలేదు

### షైనింగ్ స్టార్స్-2025లో విద్యార్థుల స్పందన

అమరావతి,: ప్రభుత్వ సంస్కరణలతో రాష్ట్ర విద్యా వ్యవస్థలో మ్యాజిక్ జరుగుతోందని మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. దీనిపై దేశవ్యాప్తంగా చర్చ కూడా జరుగుతోందన్నారు. 'షైనింగ్ స్టార్స్' పేరుతో.. పదో తరగతిలో టాపర్లుగా నిలిచిన 47 మంది విద్యార్థులను మంగళవారం ఉండవల్లిలోని నివాసంలో ఆయన సన్మానించారు. ప్రముఖులు రచించిన తొమ్మిది రకాల పుస్తకాలను వారికి కానుకగా అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 'మిమ్మల్ని చూస్తుంటే గర్వంగా ఉంది. ఆర్థిక ఇబ్బందులున్నా తల్లిదండ్రులను తలెత్తుకునేలా చేశారు. ఎన్ని కష్టాలు ఎదురైనా లక్ష్య

2లో

## కేసీఆర్‌కు నోటీసులు

### మాజీ మంత్రులు హరీశ్‌రావు, ఈటల రాజేందర్‌కు కూడా నోటీసులు

- కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవకతవకల ఆరోపణలపై విచారణ జరుపుతున్న కమిషన్
- 6న హరీశ్, 9న ఈటల రావాలని పిలుపు
- వ్యక్తిగతంగా హాజరు కావాలని సూచన.. వారు కోరితే వర్చువల్‌గా విచారించేందుకూ అవకాశం
- సహజ న్యాయసూత్రాల మేరకు వారి వాదనలు వినాలని నిర్ణయించిన కమిషన్
- తుది నివేదికలో చేర్చే యోచన

హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి జరుగుతున్న విచారణలో మంగళవారం కీలక పరిణామం చోటుచేసుకుంది. ప్రాజెక్టు నిర్మాణంలో అవకతవకలు జరిగాయనే ఆరోపణలపై జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ విచారణ జరుపుతున్న సంగతి తెలిసిందే. కాగా ఇప్పటికే పలువురు ఉన్నతాధికారులు, ఇతరులను కమిషన్ విచారించింది. తాజాగా మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కె.చంద్రశేఖర్‌రావుకు నోటీసులు జారీ చేసింది.

2లో





## ఇప్పటికి వక్ఫ్ చట్టం రాజ్యాంగబద్ధమే

### స్టే ఇవ్వాలంటే బలమైన కారణం చూపాల్సిందే సుప్రీంకోర్టు స్పష్టీకరణ

### ఆస్తులను లాక్కోవడమే చట్టం ఉద్దేశం: సిబ్బల్

### పారదర్శకత కోసమే బోర్డులో ఇతర మతస్థులు ప్రభుత్వ న్యాయవాది

న్యూఢిల్లీ, మే 20: బలమైన ఆధారాలతో పిటిషనర్లు సవాలు చేసే వరకు పార్లమెంటు చేసిన చట్టాలను రాజ్యాంగబద్ధమైనవి గానే పరిగణిస్తామని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఇటీవల పార్లమెంటు ఆమోదించిన వక్ఫ్ సవరణ అమలు చేయకుండా మధ్యంతర ఊరట కల్పించాలంటే స్పష్టంగా ఉన్న బలమైన కారణాన్ని చూపించాల్సిందేనని పిటిషనర్లకు స్పష్టం చేసింది. సీజేఐ జస్టిస్ బి.ఆర్.గవాయ్, జస్టిస్ అగస్టీన్ జార్జ్ మాసిలతో కూడిన ధర్మాసనం మంగళవారం వక్ఫ్ చట్టంపై దాఖలైన పలు పిటిషన్ల మీద విచారణ జరిపింది. కోర్టులు వక్ఫ్‌గా ప్రకటించినవి, భూమిని వినియోగిస్తున్న వారు వక్ఫ్‌గా ప్రకటించినవి, ఆస్తిని రాసివ్వడం ద్వారా వక్ఫ్‌గా ప్రకటించినవి... ఈ మూడు రకాల ఆస్తులను డీనోటిఫై చేసే అధికారాన్ని ప్రభుత్వానికి కట్టబెట్టే ప్రస్తుత చట్ట నిబంధనను పిటిషనర్లు ప్రధానంగా వ్యతిరేకిస్తున్నారు. చట్టాన్ని వ్యతిరేకిస్తూ పిటిషన్లు వేసిన వారి తరపున కపిల్ సిబల్ వాదనలు వినిపించారు. కొత్త చట్టంతో న్యాయ ప్రక్రియతో నిమిత్తం లేకుండా వక్ఫ్



## సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

**::: జిల్లా ఉపాధ్యక్షులు ఎండి పాషా**

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మే 20 : చౌటుప్పల్ మండలం కేంద్రంలోని నరేంద్ర మోడీ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి పాషా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఆదిమూలం నందీశ్వర్ హాజరై మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం బ్రిటిష్ కాలంలో సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాస్తూ నాలుగు లేబర్ కోర్టులను తీసుకురావడం జరిగింది వీటివల్ల కార్పొరేట్ శక్తులు పెట్టుబడిదారీ వర్గాలకే లాభాలు చేకూర్చే విధంగా ఉన్నాయి.వెంటనే ఈ నాలుగు లేబర్ కోర్టులను రద్దు చేయాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను రక్షించాలని కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలని అట్లాగే కార్మిక సంఘా రిజిస్ట్రేషన్ ను 45 రోజుల వ్యవధిలో చేయాలని సంఘటిత అసంఘటిత కార్మికుల వివిధ సమస్యలపై మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమానికి హాజరైన నాయకులు సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బత్తుల దాసు, గడ్డం వెంకటేశం,జొన్న కంటి దేవయ్య,కలకుంట్ల శివకుమార్, బోయ యాదయ్య,ఎస్.కె మదర్,కొలతం శ్రీనివాస్ రెడ్డి,ఈడుపులకంటి కిష్టయ్య, పారమళ్ళ లక్ష్మయ్య, ఫార్మర్ల యాదమ్మ, గజ్జల రాజు, బక్కబాలమ్మ, కంకల యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.



## సెక్రటేరియల్ మైనింగ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్ బాబుతో సమావేశం

**ఇసుక పాలసీ పైన వస్తున్న అపోహలు నమ్మొద్దు: పందుల యాదగిరిగౌడ్**

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర సెక్రటేరియల్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్ బాబుతో సమావేశమైన తెలంగాణ మైన్స్ అండ్ ఇసుక లారీ ఓనర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పందుల యాదగిరి గౌడ్ కమిటీ బృందం, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఇసుక రీచ్ లలో సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఇసుక పాలసీ పైన వస్తున్న వదంతులు ఎట్టి పరిస్థితిలో నమ్మొద్దని. ఉన్న పాలసీ యధావిధిగా అమలు జరుగుతుందని తెలిపారు. ఇసుక వాగులో అక్రమ దారులులను వెంటనే అరికట్టాలని తెలిపారు. మైనింగ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించారు అన్ని సమస్యలు త్వరలో పరిష్కారం అవుతాయని హామీ ఇవ్వడం జరిగింది అని తెలిపారు పందుల యాదగిరి గౌడ్



## గుట్టమీది రాములు -సవిత దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖ డ్రై క్లీనింగ్ వ్యాపారవేత్త చెన్నప్ప

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : హయత్ నగర్ మునిగనూరు ద్వారకా నగర్ లో గుట్ట మీద రాములు -సవిత దంపతుల నివాసానికి వెళ్లి వారికి శాలువాతో సత్కరించి, కేక్ కట్ చేయించి వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖ డ్రై క్లీనింగ్ వ్యాపారవేత్త చెన్నప్ప ఈ సందర్భంగా మాట్లాడుతూ మీ దాంపత్యంలో నిండిన మరో వసంతం..సుఖ సంతోషాలతో సాగాలని కోరకుంటూ. మీరు ఇలాంటి వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటూ...మీ దాంపత్య జీవితం ఎందరికో ఆదర్శంగా నిలవాలని కోరుకుంటూ. హృదయపూర్వక పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు

# ప్రాంతాలకు అతీతంగా ఆదర్శ ప్రియమైన నేస్తం చాయ్



### కొత్తవారిని పరిచయం చేసే మన ఆప్తమిత్రుడు టీ!

**అంతర్జాతీయ టీ దినోత్సవ శుభాకాంక్షలు తో**

**వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గోల్లూరి గణేష్ సాగర్**

మస్తిష్కంలోని సమస్యలతో సతమతమౌతుంటే
అమ్మ చేతి స్పర్శలా మనసుకు ఉపశమనం కల్పించే
మన ఆప్తమిత్రుడు టీ ..!
ప్రతి విద్యార్థి కనురెప్పలపై దాడిచేస్తున్న నిద్దురను
తరిమేస్తూ చదువుల్లో సహకరించు మన నేస్తం టీ ..!
దేశ సరిహద్దుల్లో మంచుకొండల్లో పహారా కాస్తున్న సైనికులకు ఆపద్బాంధవుడులా నేనున్నా
నంటూ వెచ్చగా గొంతులోకిజారిపోతూ...
నూతనోత్తేజం అందించు మన ఆప్తమిత్రుడు టీ ..!
అమీరు గరీబు అనే తారతమ్యం లేక
అందరినీ ఉషోదయ వేళ పలుకరిస్తూ జోష్ నింపే మన అమృత నేస్తం టీ ..!
పున్నమి వెన్నెల రేయిలో సన్నగా వీచే చల్లగాలిలో
మదిలో మరుగున పడిన జ్ఞాపకాల మమతలను
గుర్తుకు తెచ్చే మన ఆప్తమిత్రుడు టీ ..!
మనం ముద్దుగా పిలుచుకునే టీ”(తేనీరు) చాయ్
మనందరికీ ప్రియనేస్తం. నా మిత్రులకు నా శ్రేయోభిలాషులకు నా.. అనుకునే వారందరికీ
ప్రశాంతమైన మరియు రుచికరమైన టీ అంతర్జాతీయ దినోత్సవ శుభాకాంక్షలతో...

## రాజకీయ నాయకుల కాళ్లు మొక్కిన గిరిజన సంక్షేమ శాఖ కమీషనర్ శరత్‌నాయక్ తీరును తీవ్రంగా ఖండిస్తున్నాం: డాక్టర్ కరాటే రాజునాయక్



సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 20 : రాజకీయ నాయకుల కాళ్లు మొక్కి బంజారా జాతి గౌరవాన్ని తాకట్టు పెట్టిన గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ శరత్ నాయక్ ఐఏఎస్ ను తక్షణమే పదవి నుండి తొలగించాలని అతను బంజారా జాతికి క్షమాపణ చెప్పాలని గిరిజన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు, ఓయూజేసీ చైర్మన్ డాక్టర్ కరాటే రాజు నాయక్ డిమాండ్ చేశారు ఈ మేరకు ఆయన ఓయులో మంగళవారం మాట్లాడుతూ అచ్చంపేటలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాళ్లు మొక్కి బంజారా జాతి ఆత్మగౌరవాన్ని దిగజార్చిన ఐఏఎస్ శరత్ నాయక్ గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్‌గా ఉన్న అత్యున్నత అధికారి, ప్రజల డబ్బుతో జీతం తీసుకునే వ్యక్తిగా రాజకీయ నాయకుడి ముందు వంగి కాళ్లు మొక్కడం ద్వారా మన గిరిజన జాతి గౌరవాన్ని, అధికార వ్యవస్థ యొక్క ఆత్మాభిమానాన్ని కించపరిచే విధంగా ఉందన్నారు. ఈ చర్య అన్నారు. బంజారా జాతికి భారత రాజ్యాంగానికి అవమానం అన్నారు. ఐఏఎస్ వ్యవస్థలో గిరిజన జాతి మేధో ప్రాతినిధ్యానికి కళంకం అన్నారు.మన దేశం అవినీతిగ్రస్తంగా, రాజకీయ ఆధిపత్యంలో కూరుకుపోయినట్లు ప్రపంచానికి చూపించే చర్య అన్నారు.యువతలో “ఒక ఐఏఎస్ అధికారి కూడా ఇలా దిగజారితే, సామాన్య పౌరుడి గౌరవం ఏమిటి?” అనే నిరాశాజనక ఆలోచనలను రేకెత్తిస్తుందన్నారు.ఇది కేవలం వ్యక్తిగత తప్పు కాదు, మన జాతి పరువును, గౌరవాన్ని హరించే అపరాధం. ఇటువంటి చర్యలు మానవతా విలువలకు, రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకం అన్నారు.బంజారా జాతి బిడ్డలు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులుగా ఎదగాలని ఆకాంక్షి%శీ% చారు. శరత్ నాయక్ వంటి వ్యక్తుల దిగజారుడు ప్రవర్తన వల్ల మన జాతి యువత సిగ్గుతో తలవంచుకోవాల్సి వస్తోంది. ఇటువంటి చర్యలు ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ అన్నారు.అందువల్ల, గిరిజన చైతన్య వేదిక ఈ క్రింది విధంగా డిమాండ్ చేస్తోందన్నారు.శరత్ నాయక్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని,బంజారా జాతికి బహిరంగ క్షమాపణ చెప్పాలని,లేనిపక్షంలో, అతన్ని లంబాడి జాతి నుండి బహిష్కరిస్తాం అన్నారు. మన జాతి గౌరవం, ఆత్మాభిమానం కాపాడుకోవడం కోసం ఈ చర్య తప్పనిసరి. గిరిజన సమాజం ఈ అవమానాన్ని సహించదన్నారు.రాజకీయ నాయకుల కాళ్లు మొక్కి బంజారా జాతి గౌరవాన్ని తాకట్టు పెట్టిన గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ శరత్ నాయక్ ఐఏఎస్ ను తక్షణమే పదవి నుండి తొలగించాలి! అతను బంజారా జాతికి క్షమాపణ చెప్పాలని పేర్కొన్నారు. 19 మే 2025న అచ్చంపేటలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాళ్లు మొక్కి బంజారా జాతి ఆత్మగౌరవాన్ని దిగజార్చిన శరత్ నాయక్ ఐఏఎస్, గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్‌గా ఉన్న అత్యున్నత అధికారి, ప్రజల డబ్బుతో జీతం తీసుకునే వ్యక్తిగా రాజకీయ నాయకుడి ముందు వంగి కాళ్లు మొక్కడం ద్వారా మన గిరిజన జాతి గౌరవాన్ని, అధికార వ్యవస్థ యొక్క ఆత్మాభిమానాన్ని తీవ్రంగా కించపరిచారని పేర్కొన్నారు.

## కేసీఆర్‌కు నోటీసులు

(మొదటి పేజీ తరువాయి)

జూన్ 5వ తేదీన విచారణకు హాజరుకావాలని తెలిపింది. బీఆర్ఎస్ హయాంలో మంత్రులుగా పనిచేసిన హరీశ్‌రావు, ఈటల రాజేందర్‌లకు సైతం నోటీసులు ఇచ్చింది. ముగ్గురికీ వేర్వేరుగా మూడు పేజీలున్న నోటీసులను మెసెంజర్ ద్వారా అలాగే రిజిస్టర్ పోస్టులోనూ పంపింది. వ్యక్తిగతంగా విచారణకు హాజరుకావాలని సూచించింది. జూన్ 6న హాజరుకావాలని హరీశ్‌రావుకు, 9వ తేదీన రమ్మని ఈటల రాజేందర్‌కు తెలిపింది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బరాజ్‌ల నిర్మాణంలో అవకతవకలు జరిగాయని అనుమానిస్తున్న ప్రభుత్వం, సమగ్ర విచారణ జరిపి నివేదిక సమర్పించేందుకు గత ఏడాది మార్చిలో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను నియమించింది. బరాజ్‌ల నాణ్యతపై కూడా విచారించాలని సూచించింది. దీనిపై దాదాపుగా విచారణ పూర్తి చేసిన కమిషన్, రెండుమూడు రోజుల్లో నివేదిక ఇచ్చేందుకు సిద్ధమవుతోందని భావిస్తున్న తరుణంలో.. కమిషన్ గడువును మరో రెండు నెలలు పొడిగిస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో సహజ న్యాయ సూత్రాల మేరకు ఈ ముగ్గురి వాదనలు సైతం వినాలని జస్టిస్ ఘోష్ నిర్ణయించినట్లు సమాచారం. కాళేశ్వరం నిర్మాణం సమయంలో ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్‌తో పాటు అప్పటి నీటిపారుదల శాఖ మంత్రి టి.హరీశ్‌రావు, అప్పటి ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్‌లను ప్రశ్నించి మరింత సమాచారం జోడిస్తే సమగ్ర నివేదిక ఇచ్చినట్లు అవుతుందని భావించిన కమిషన్ వారికి నోటీసులు జారీ చేసినట్లు తెలిసింది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 సెక్షన్ 311ను అనుసరించి నోటీసులు జారీ చేసినట్లు చెబుతున్నారు. పినాకి చంద్ర ఘోష్ కమిషన్ ఇదివరకే పలువురు ఇంజనీర్లు, నిర్మాణదారులు, అప్పట్లో నీటిపారుదల శాఖ, ఆర్థిక శాఖల ముఖ్య కార్యదర్శులు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులుగా పనిచేసిన ఐఏఎస్ అధికారులను విచారించిన సంగతి విదితమే.

**2019లో బరాజ్‌ల నిర్మాణం పూర్తి**

కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా మూడు బరాజ్‌ల నిర్మాణ పనులు 2016లో ప్రారంభించగా 2019 మేలో పూర్తయ్యాయి. అయితే 2023 సెప్టెంబర్‌లో మేడిగడ్డ బరాజ్‌లోని ఒక బ్లాక్ పిల్లర్లు కుంగిపోయాయి. దీనిపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఇప్పటికే నివేదిక ఇచ్చింది. కేసీఆర్ సీఎంగా ఉన్న సమయంలో మొదటి దఫాలో హరీశ్‌రావు నీటిపారుదల శాఖ మంత్రిగా, ఈటల రాజేందర్ ఆర్థిక మంత్రిగా పనిచేశారు. రెండో దఫాలో కేసీఆర్ సీఎంగా, నీటిపారుదల శాఖ మంత్రిగా కూడా బాధ్యతలు నిర్వర్తించగా.. హరీశ్‌రావు ఆర్థిక మంత్రిగా కొనసాగారు. ప్రాజెక్టు డిజైన్లు, నిర్మాణం తదితర అంశాల్లో వీరి నిర్ణయాలు కీలకంగా ఉన్నాయనే ఉద్దేశంతో, వారిని విచారించి వాదనలు రికార్డు చేయాలని కమిషన్ భావిస్తున్నట్టు సమాచారం. నోటీసుల ప్రకారం వారంతా వ్యక్తిగతంగా విచారణకు హాజరుకావాల్సి ఉండగా, ఒకవేళ వారు కోరితే వర్చువల్‌గా కూడా విచారణ కొనసాగించే అవకాశాలు ఉన్నట్టు కమిషన్ వర్గాల ద్వారా తెలుస్తోంది.

**కేసీఆర్‌తో హరీశ్‌రావు భేటీ**

పీసీ ఘోష్ కమిషన్ నోటీసుల నేపథ్యంలో మాజీ మంత్రి హరీశ్‌రావు ఎర్రవల్లి ఫాంహౌస్‌లో మాజీ సీఎం కేసీఆర్‌తో భేటీ అయ్యారు. నోటీసులు, తదుపరి పరిణామాలు, ఇతర అంశాలపై చర్చించినట్లు సమాచారం. ఈ సమావేశం దాదాపు 20 నిమిషాల పాటు కొనసాగగా.. కేసీఆర్, హరీశ్‌రావు విచారణకు హాజరవుతారా? లేదా సమయం కోరతారా అన్న అంశంలో స్పష్టత రాలేదు.

## కఠిన సవాళ్లు ఎంచుకుంటేనే ఉన్నత శిఖరాలు

(మొదటి పేజీ తరువాయి)

సాధన కోసం పట్టుదలతో ముందుకు సాగాలి. అనేక సవాళ్లు ఉన్నా విద్యాశాఖలో సంస్కరణలు చేపడుతున్నాం. నేడు మీరు సాధించిన విజయంతో ప్రభుత్వ విద్యా వ్యవస్థపై నమ్మకం పెరుగుతుంది. ఏపీ విద్యా వ్యవస్థకు మీరే బ్రాండ్ అంబాసిడర్లు. వచ్చే ఏడాది నుంచి ప్రైవేటు పాఠశాలల తరహాలో ప్రభుత్వ ఫలితాలపై పేపర్లలో ప్రకటనలు జారీచేస్తాం. జీవితంలో ఉన్నత స్థానాలకు చేరాలంటే కఠినమైన లక్ష్యాలనే ఎంచుకోవాలి. జీవితంలో అనేక పరీక్షలుంటాయి. పరీక్షలను సవాలుగా తీసుకునేవారే విజేతలుగా నిలుస్తారు. జూన్ నెలాఖరుకు విద్యా సంస్కరణలు పూర్తిచేస్తాం” అని మంత్రి అన్నారు. విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ మాట్లాడుతూ... విద్య ద్వారా మాత్రమే సమాజంలో కఠిమైన సమస్యలు పరిష్కారమవుతాయన్నారు.

**నేను అల్లరి బ్యాచ్!**

విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు మంత్రి లోకేశ్ సరదాగా సమాధానాలు చెప్పారు. మీరు చదువుకునేటప్పుడు పాఠశాలలో పరీక్షలు కష్టంగా ఉన్నాయా? అసెంబ్లీలో ప్రశ్నలు కష్టంగా ఉన్నాయా? అని సంతోష్ అనే విద్యార్థి ప్రశ్నించగా... ‘రెండూ కష్టమైనవే. ఇటీవలి అసెంబ్లీ సమావేశాల్లో మూడు ప్రశ్నలు వచ్చాయి. వాటికి సమాధానం చెప్పేందుకు ఎంతో ప్రిపేర్ కావాల్సి వచ్చింది. పాఠశాల రోజుల్లో నేను లాస్ట్ బెంచ్ విద్యార్థిని. అల్లరి బ్యాచ్ కూడా’ అని సమాధానమిచ్చారు. అదృష్టాన్ని నమ్ముతారా? కష్టాన్ని నమ్ముతారా? అని ఓ విద్యార్థి ప్రశ్నించగా ఉన్నత స్థానాలకు చేరాలంటే కష్టానికి మించిన ప్రత్యామ్నాయం లేదని, ఈ విషయంలో మోదీ, చంద్రబాబు నుంచి ప్రేరణ పొందానని అన్నారు.





## ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకోవాలి

## రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీరేపల్లి

మిర్యాలగూడ ,మే 20:- (వార్త మిర్రర్) గ్రామీణ పేదలకు ఎంతో ఉపయోగపడుతున్న ఉపాధి హామీ పథకాన్ని రక్షించుకోవాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. దేశవ్యాప్త సమ్మెలో భాగంగా కేంద్రం పిలుపుమేరకు మంగళవారం మండలంలోని తుంగపాడు గ్రామంలో ఉపాధి హామీ కార్మికులతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో పోరాటాలతో సాధించుకున్న ఉపాధి హామీ పథకం కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తుందని ఆరోపించారు. అందులో భాగంగా బడ్జెట్లో ఈ పథకానికి నిధులు తగ్గిస్తూ వస్తుందని చెప్పారు. దాని ఫలితంగా వ్యవసాయ కార్మికులకు, కూలీలకు ఉపాధి తగ్గుతుందన్నారు. ఈ పథకం కాపాడుకోవడం వల్ల గ్రామీణ పేదలకు ఎంతో ఉపాధి దొరుకుతుందని దీనికోసం బలమైన పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఉపాధి హామీ పథకం కింద 365 రోజులు పని కల్పించాలని, రోజు కూలి కనీసం 600 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశాలలో టెంట్, మంచినీరు, మెడికల్ కిట్టు అందుబాటులో ఉంచాలన్నారు. కుటుంబంలో అందరికీ ఉపాధి పని కల్పించి ఆదుకోవాలన్నారు. పథకం నిర్వీర్యం కాకుండా బడ్జెట్లో నిధులు పెంచాలని డిమాండ్ చేశారు. పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా కూలీ రెట్లు పెంచాలన్నారు. భవిష్యత్తులో జరిగే పోరాటాలకు ఉపాధి హామీ కూలీలు మద్దతుగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు వెంకటరెడ్డి, కందుకూరి రమేష్, శరాబురెడ్డి, శ్రీను పాల్గొన్నారు.



## ఘనంగా సామూహిక శ్రీఅనగాష్టమి వ్రతములు

మిర్యాలగూడ , మే 20:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణంలోని రైల్వే కాలనీ శ్రీ సాయి దత్త ఆశ్రమంలో మంగళవారం సామూహిక అనగాష్టమి వ్రతం ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున దత్తాత్రేయ అభిషేకంలో అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. పట్టణం పరిసర ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి అనగాష్ట వ్రతంలో పాల్గొన్నారు.కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు గుండా శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ప్రతాప్, ప్రధాన కార్యదర్శి నరేందర్, కోశాధికారి మట్టయ్య, సోమన్న, జానకిరాముడు, విక్రం, వాసు, రవి, అంజిబాబు, పద్మ, సీత, శారద, కళ్యాణి, భవాని, సుకన్య పాల్గొన్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు



## ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రాలలో జీలుగలు, జనుము, పిల్లి పెసర విత్తనాలు అందుబాటులో ఉన్నాయి

మిర్యాలగూడ , మే 20:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ మండలం నందిపాడు గ్రామంలోని తెలంగాణ విత్తన అభివృద్ధి సంస్థలో శుద్ధి చేసిన విత్తనాల శాంపిల్స్ సేకరించి ల్యాబ్ కు పంపినట్టు మండల వ్యవసాయ అధికారి డి. సైదానాయక్ తెలిపారు. అదేవిధంగా మిర్యాలగూడ మండలంలోని మిర్యాలగూడ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో పచ్చి రొట్టె ఎరువులు పచ్చి రొట్టె విత్తనాలు( గ్రీన్ మ్యాన్యూర్)అయినా జీలుగలు, జనుము, పిల్లి పెసర విత్తనాలు సబ్సిడీ మీద రైతులకు అందుబాటులో ఉందని తెలిపారు. రైతులు తీసుకొని తొలకరి వర్షాలు పడ్డప్పుడు చల్లుకొని పూత దశలో లేదా 45 రోజుల్లో కలియ దున్ని వరి పంట వేసుకోవాల్సిందిగా రైతులను సూచించారు. దీనివల్ల భూసారం పెరిగి దిగుబడులు గణనీయంగా పెరుగుతాయని తెలిపారు. జీలుగులు 30 కేజీల బ్యాగు రూ. 2137.5లు, జనుము 40 కేజీల బ్యాగు, రూ. 2,510లు, పిల్లి పెసర 20 కేజీల బ్యాగు రూ. 2,055లు అని తెలిపారు.



## కల్వకుంట్ల హిమాన్షురావు కు ఘన స్వాగతం పలికిన- బిఆర్ఎస్ నేత జనగాం పాండు

యాదాద్రి వార్తలు ప్రతినిధి యాదాద్రి భువనగిరి జిల్లా యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి దర్శనానికి విచ్చేసిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కుమారుడు కల్వకుంట్ల హిమాన్షు రావు దర్శనం అనంతరం వివేరా హొటల్ కు చేరుకున్న సందర్భంగా బిఆర్ఎస్ భువనగిరి మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు, శ్రేణులు ఘన స్వాగతం పలికారు.బిఆర్ఎస్ నేత జనగాం పాండు ఆధ్వర్యంలో కల్వకుంట్ల హిమాన్షు రావు ను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, టిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, భువనగిరి బిఆర్ఎస్ టౌన్ అధ్యక్షులు కిరణ్, బిఆర్ఎస్ యువ నాయకులు యాశీల్ గౌడ్, రచ్చ శ్రీనివాస్,బిఆర్ఎస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ ఉద్యమకారిణి పాలడుగు మేరీ మాదిగకు సేవారత్న అవార్డుతో ఘనసన్మానం



సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 20.... సికింద్రాబాద్ క్లాసిక్ గార్డెన్ లోనిర్వహించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావ్ ఉత్సవాల కమిటీ చైర్మన్ ఇటుక రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన సామాజిక సేవ రత్న, దళిత రత్న అవార్డు ల ఉత్సవం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన సామాజిక సేవ రత్న అవార్డు ను ఎమ్మార్పీఎస్ ఫౌండర్ , మాదిగ మహిళ సమాఖ్య అధ్యక్షురాలు రాష్ట్రఆద్యక్షురాలిగా,తెలంగాణ మహాజన మహిళ సమాఖ్య వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షురాలు గా మాదిగ జాతి హక్కులు సాధించ ఒక మహిళగా ఆరునెలలు వరంగల్ సెంట్రల్ జైలు చేసి పద్నాలుగు ఏండ్లు కొత్తగూడెం ఖమ్మం జిల్లా కోర్టుకు హైదరాబాదు తార్నాక నుండి అటెండ్ అయి నేను పాలడుగు మేరీ మాదిగ గా నరక యాతన అనుభవించిన నన్ను మరియు నా తోటి దండోరా ఉద్యమములో 1998, ఏప్రిల్ 22 నాడు ఉమ్మడి ఆంధ్రా ప్రదేశ్ రాష్ట్రం లో ఎస్సీ వర్గీకరణ ఎబిసిడీ లు మొట్టమొదటగా ఏకగ్రీవ తీర్మానం అయి మాదిగ జాతి హక్కుల సాధన కోసం చావు దెబ్బలు తిన్న యాతకుల రాణి మాదిగ పాల్వంచ , పొట్ట పెంజర సృజన మాదిగ ఉద్యమ వీర వనిత లకు మరియు దండోరా ఉద్యమములో నాతోపాటు 1994 నుండి ఎమ్మార్పీఎస్ ఉద్యమములో పోరుచేసిన నాయకురాలు లు , దేవని సుగుణ మాదిగ ,కందుల ధన లక్ష్మీ మాదిగ లకు ,ఈతరం మాదిగ నాయకురాలు లు ,బాణాల లావణ్య ,బొజ్జ ప్రణతి ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థిని నాయకురాళ్లకు జాతి కోసం సామాజిక సేవా కార్యక్రమాలను నా ఉద్యమాల పోరాట త్యాగాలను గుర్తించి గౌరవించి నాకు ఈ రాష్ట్ర స్థాయి సేవరత్న అవార్డు ను డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134 ,డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గార్లైన మహనీయుల ఉచ్ఛవాల కమిటీ రాష్ట్ర చైర్మన్2025%ఙ%తెలంగాణ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఇటుక రాజు మాదిగ గారికి ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముంజగల్ల విజయ్ కుమార్ గారికి సీనియర్ మాదిగ జాతి రాష్ట్ర నాయకులు రాజలింగం,తేది : 19-5-2025 నాడు సికింద్రాబాద్ లోని క్లాసిక్ గార్డెన్ లో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ ఉత్సవాల కమిటీ చైర్మన్ ఇటుక రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన సామాజిక సేవ రత్న, మరియు దళిత రత్న అవార్డు ల ఉత్సవం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన సామాజిక సేవ రత్న అవార్డు ను అందుకున్న ఎమ్మార్పీఎస్ ఫౌండర్ , మాదిగ మహిళ సమాఖ్య అధ్యక్షురాలు రాష్ట్రఆద్యక్షురాలిగా అండ్ తెలంగాణ మహాజన మహిళ సమాఖ్య వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షురాలు గా మాదిగ జాతి హక్కులు సాధించ ఒక మహిళగా ఆరునెలలు వరంగల్ సెంట్రల్ జైలు చేసి పద్నాలుగు ఏండ్లు కొత్తగూడెం ఖమ్మం జిల్లా కోర్టుకు హైదరాబాదు తార్నాక నుండి అటెండ్ అయి నేను పాలడుగు మేరీ మాదిగ గా నరక యాతన అనుభవించిన నన్ను మరియు నా తోటి దండోరా ఉద్యమములో 1998, ఏప్రిల్ 22 నాడు

ఉమ్మడి ఆంధ్రా ప్రదేశ్ రాష్ట్రం లో ఎస్సీ వర్గీకరణ ఎబిసిడీ లు మొట్టమొదటగా ఏకగ్రీవ తీర్మానం అయి మాదిగ జాతి హక్కుల సాధన కోసం చావు దెబ్బలు తిన్న యాతకుల రాణి మాదిగ పాల్వంచ , పొట్ట పెంజర సృజన మాదిగ ఉద్యమ వీర వనిత లకు మరియు దండోరా ఉద్యమములో నాతోపాటు 1994 నుండి ఎమ్మార్పీఎస్ ఉద్యమములో పోరుచేసిన నాయకురాలు లు , దేవని సుగుణ మాదిగ ,కందుల ధన లక్ష్మీ మాదిగ లకు ,ఈతరం మాదిగ నాయకురాలు లు ,బాణాల లావణ్య ,బొజ్జ ప్రణతి ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థిని నాయకురాళ్లకు జాతి కోసం సామాజిక సేవా కార్యక్రమాలను నా ఉద్యమాల పోరాట త్యాగాలను గుర్తించి గౌరవించి నాకు ఈ రాష్ట్ర స్థాయి సేవరత్న అవార్డు ను డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134 ,డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గార్లైన మహనీయుల ఉచ్ఛవాల కమిటీ రాష్ట్ర చైర్మన్2025%ఙ%తెలంగాణ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు ఇటుక రాజు మాదిగకి ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముంజగల్ల విజయ్ కుమార్ కి సీనియర్ మాదిగ జాతి రాష్ట్ర నాయకులు రాజలింగం, బాబాయ్,బుడగ జంగాల సంఘం రాష్ట్ర అధ్యకుడు రాజలింగం అన్న ,హనుమంత్ అన్న ,వనం నరసింహం మాదిగ ,సుదర్శన్ బాబు నాయకులు జెన్నూ కనక రాజు గారికి , తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుల వారికి మాదిగ మాదిగ అనుబంధ కులాల నాయకుల సంఘానాయకులకు మేరీ మాదిగ గా మాదిగ మహిళ సమాఖ్య తరపున ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు ఈ అవార్డు ఇచ్చి మా బాధ్యతను మరింత పెరిగిందని మా మహిళలకు మీరు ఇలాంటి ప్రో చ్ఛ హా ం అందిస్తుంటే మహిళ చైతన్యం దళిత స్త్రీల లో పెరిగి దళిత మహిళ నాయకత్వాలు బలపడతాయి అని మా నమ్మకం అప్పుడే దళిత స్త్రీలు అన్ని రంగాలలో రాణిస్తారు డాక్టర్ బాబా సాహెబ్ కలలు కన్న సహకారం సమాజం నిర్మాణం అవుతుందని మేరీ మాదిగ పేర్కొన్నారు.

## సోషల్ మీడియా సైనికులే కాంగ్రెస్ పార్టీకి బలం,బలగం

**స్థానిక సంస్థల ఎన్నికల లక్ష్యంగా ప్రతి యువజన కాంగ్రెస్ నాయకులు పని చేయాలి**

**క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతమే యువజన కాంగ్రెస్ లక్ష్యం**

**ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**



దేవరకొండ మే 20 వార్త మిర్రర్ దేవరకొండ పట్టణంలోని సాయి రమ్య ఫంక్షన్ హాల్ లో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దేవరకొండ నియోజక వర్గ లిసోషల్ మీడియా - యువ సమ్మేళనం విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి యూత్ కాంగ్రెస్ సైనికుల పాత్ర కీలకమైనదనియువజన కాంగ్రెస్ నాయకులు చేస్తున్న నిరంతర శ్రమ, కృషి వల్లే ప్రజల్లో పార్టీపై నమ్మకం పెరుగుతుంది అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి సోషల్ మీడియా వేదికగా నియోజక వర్గ వ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలి అని అన్నారు. రైతు రుణమాఫీ, సన్న బియ్యం,200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కు గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,యువత కోసం రాజీవ్ యువ వికాసం,ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, స్కిల్ యూనివర్సిటీ లాంటి ఎన్నో ప్రజా సంక్షేమ కార్యక్రమాలను కాంగ్రెస్ ప్రభుత్వం చేయబడుతుంది వీటిని కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా,యూత్ కాంగ్రెస్ ,కార్యకర్తలు గ్రామస్థాయి వరకు తీసుకెళ్లి, ప్రతి కార్యకర్త ఈ విషయాలు ప్రజల్లో చైతన్యం కలిగించాలన్నారు... కాంగ్రెస్ పార్టీలో ఎలాంటి భేదాభిప్రాయాలు లేకుండా నాయకత్వాన్ని బలపరిచే దిశగా ముందుకు సాగాలి అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అనేది ఓ మహాసముద్రం లాంటిది. ఇందులో పనిచేసిన వారందరికీ నిస్సందేహంగా గుర్తింపు, గౌరవం, సరైన పదవులు లభిస్తాయి అని తెలిపారు.రాబోయే ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ప్రతి సోషల్ మీడియా కార్యకర్త కంకణబద్ధులై పనిచేయాలని పిలుపునిచ్చారు.యూత్ కాంగ్రెస్ నాయకులకు ఏ బాధ్యత ఇచ్చిన పార్టీకి కట్టుబడి పనిచేస్తే అవకాశం ఉన్నచోట సముచిత స్థానం కల్పించే బాధ్యత అన్నారు. ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు,యువజన కాంగ్రెస్ నాయకులు, వివిధ మండలాల అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వర్కింగ్ ప్రెసిడెంట్, ప్రధాన కార్యదర్శిలు,మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కో ఆప్షన్ సభ్యులు, ఎన్ ఎస్ యూ ఐ నాయకులు, కార్యకర్తలు అందరూ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## జర్నలిస్టులకు హెూమియోపతి మందులు పంపిణీ

సంస్థాన్ నారాయణపురం మే 20:( వార్త మిర్రర్) : సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని జర్నలిస్టులకు హెూమియోపతి మందులను సహస్ర ఫౌండేషన్ చైర్మన్ తెలంగాణ రాష్ట్ర హెూమియోపతి డాక్టర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చినుకాని శివప్రసాద్ పంపిణీ చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలోని వివిధ రంగాల్లో చెందినటువంటి ఎండ తీవ్రతలో పనిచేసే వారికి వడదెబ్బ నివారణ మందులను రెండు లక్షల దోసులను పంపిణీ చేయాలని నిర్ణయించడం జరిగింది. అందులో భాగంగా వారి నిర్ణయం మేరకు మండలంలోని జర్నలిస్టులకు సహస్ర ఫౌండేషన్ సభ్యులు సిలువేరు సైదులు జర్నలిస్టులకు వడదెబ్బ నివారణ మందులను పంపిణీ చేయడం జరిగింది. వారికి సహస్ర ఫౌండేషన్ అండగా ఉంటుందని ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు సిలువేరు సైదులు, జర్నలిస్టులు ఉప్పల వెంకటేష్, సికిలమెట్ల ప్రభాకర్,గిరిబాబు, గంగపురం సాయి,శ్రీనివాస్, చిలువేరు జంగయ్య ధనంజయ, సింగం కృష్ణ పాల్గొన్నారు.



## గ్రంథాలయ అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తా ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ మే 20:- (వార్త మిర్రర్) : మిర్యాలగూడ పట్టణంలోని గ్రంథాలయ అభివృద్ధికి తన వంతు తోడ్పాటు అందించడమే కాక దానిని ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు నిర్విరామంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అన్నారు. మంగళవారం గ్రంథాలయ ఉద్యోగి లక్ష్మీనరసింహారెడ్డి పదవీ విరమణ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయంలో పనిచేస్తున్న లక్ష్మీ నరసింహ రెడ్డి నిబందతో పని చేసేవాడని అనేకమంది నిరుద్యోగులకు సలహాలు సూచనతో పాటు వారికి ఎలాంటి ఆటంకాలు కలగకుండా చక్కటి ఉద్యోగ బాధ్యతలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. పదవీ విరమణ అనంతరం అదే స్ఫూర్తితో లక్ష్మీనరసింహారెడ్డి నిరుద్యోగులకు అండగా ఉంటూ వారి భవిష్యత్తుకు చక్కటి మార్గాన్ని చూపాలని కోరారు. అనంతరం గ్రంథాలయం కమిటీ మాజీ చైర్మన్ పైడిమర్రి నరసింహారావు, డాక్టర్ జె.రాజుల సహకారంతో గ్రంథాలయ భవనంలో మూడో అంతస్తు నిర్మాణం కోసం త్వరలోనే పనులు ప్రారంభిస్తామని ఆయన తెలిపారు.



## పెంచిన పచ్చిరొట్ట, అన్ని రకాల విత్తనాల ధరలను తగ్గించాలి

## జగిత్యాల జిల్లా రైతు నాయకులు మెక్కొండ రాంరెడ్డి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 20

తెలంగాణ ప్రభుత్వం రైతులకి సేంద్రియ వ్యవసాయం పై శాస్త్రవేతలు, వ్యవసాయ అధికారులతో రైతులకు అవగాహన కలిపిస్తున్నారు. యూరియా వాడకాన్ని తగ్గిస్తూ సేంద్రియవాడకాన్ని ఎక్కువ వినియోగిస్తూ భూమి సారాన్ని పెంచాలి తద్వారా రైతులు లాభలు పొందాలని సూచించారు.....ప్రభుత్వం రసాయణాల వాడకం తగ్గించాలని చెప్పి ప్రచారం చేస్తూ పచ్చిరొట్ట విత్తనాలకు గత సీజన్ కన్నా ధర రెండు రేట్లు పెంచితే రైతులు ఎలా భరిస్తారు.....భూమిలో కర్బన సేంద్రియ పదార్తలు పెంచాలంటే ఉచితంగా పచ్చిరొట్టకు సంభందించిన జనము, జీలుగా, పెసర, పిల్లిపేసరా, అలసంద వంటి వాటిని సేలల్లో వెదజల్లి కలియదున్నలి. అప్పుడే భూమిలో సూక్ష్మా దాతువులు లోహాలు పెరుగుతాయి. ముందు తరాలకు మంచి భూమిని అందించాలంటే సత్తువ గల భూమిని తయారు చేయాలి. ఇలా అధిక ధరలు పెరుగుతూ పోతే రైతులు పచ్చిరొట్ట పట్ల మొగ్గక రసాయన ఎరువులపట్ల మొగ్గతో ఉంటారు అని అన్నారు.



## శిక్షణతో ఉపాధ్యాయులు వృత్తి నైపుణ్యాలు పెంచుకోవాలి

## ::: డైట్ ప్రిన్సిపాల్ నరసింహ

మిర్యాలగూడ, మే 20:- (వార్త మిర్రర్) : వృత్తి నైపుణ్యాలు మెరుగుపరుచుకునేందుకు వేసవి సెలవుల్లో ఐదు రోజులపాటు ఉపాధ్యాయులకు వృత్యంతర శిక్షణ ఏర్పాటు చేశామని నల్లగోండ జిల్లా విద్యా శిక్షణ సంస్థ (డైట్)ప్రిన్సిపల్ కె.నరసింహ అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న శిక్షణ శిబిరాన్ని పరిశీలించారు. పాఠశాల పునః ప్రారంభం నాటికి ఉపాధ్యాయులు ఆధునిక బోధన పద్ధతులపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండే విధంగా శిక్షణ దోహదపడుతుందన్నారు. పాఠ్యపుస్తకాలు, డిజిటల్ బోధన, కృత్రిమ మేధా ఉపయోగాలపై కూడా శిక్షణ అందించనున్నామని ఉపాధ్యాయులందరూ సక్రమంగా హాజరై శిక్షణను వినియోగించుకొని పనితీరు మెరుగు పరచుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంఈఓలు బాలు నాయక్, ఎం.బాలాజీనాయక్, ఆర్ వరలక్ష్మి, రిసోర్స్ పర్సన్స్ గోవర్ధన్ రెడ్డి, భాస్కర్, చంద్రశేఖర్, ఆశాలత పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్

## చెక్కును అందజేసిన - శాంతి సాయిజెన్ శేఖర్

నాచారం, మే 20 ( వార్త మిర్రర్ ):నాచారం ఓల్డ్ విలేజ్ కు చెందిన అశోక్ గౌడ్ అనారోగ్యంతో హాస్పిటల్ లో చేరడంతో చాలా ఖర్చు అయ్యింది. ఇదే విషయమై ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ని కలవగా సీఎం రిలీఫ్ ఫండ్ దరఖాస్తు చేయించడం జరిగింది. మంజూరైన 24000 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ అశోక్ గౌడ్ కు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్, కట్ట బుచ్చన్న గౌడ్, భూపాల్ రెడ్డి, కొత్త విజయ్ చందర్ గౌడ్, గణేష్, రాకి తదితరులు పాల్గొన్నారు.



## యాదాద్రి లక్ష్మి నరసింహ

## స్వామిని దర్శించుకున్న-కల్వకుంట్ల హిమాన్షురావు

**- ఘన స్వాగతం పలికిన బిఆర్ఎస్ శ్రేణులు- సన్మానించిన డాక్టర్ ర్యాకల శ్రీనివాస్**

యాదాద్రి వార్తలు ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి దర్శనానికి విచ్చేసిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కుమారుడు కల్వకుంట్ల హిమాన్షు రావు దర్శనం అనంతరం వివేరా హొటల్ లో బిఆర్ఎస్ శ్రేణులతో మాట్లాడుతూ మా తాత కెసిఆర్ సంకల్పంతో నిర్మించిన అద్భుత శిల్పకళా సౌందర్యం తరతరాలపాటు సగర్వంగా తలుచుకునేలా.చరిత్రలో సుస్థిరంగా నిలిచిపోయేలా ఉంది అన్నారు, నల్లరాతి శిలల నుంచి జీవం పోసుకున్న అద్భుత కళాఖండాలు, ఆధ్యాత్మికతను–ఆహ్లాదాన్ని పంచేలా ఒకదాన్ని మించినట్లు మరో కళాఖండం.. ఒక్కో శిల్పం. ఒక్కో అద్భుతం. అన్నారు యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి దర్శనానికి విచ్చేసిన సందర్భంగా వివేరా హొటల్ లో బిఆర్ఎస్ జిల్లా నాయకులు సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్. కల్వకుంట్ల హిమాన్షు రావు ను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు




## యూపీఎస్సీ పరీక్షలో ఆల్ ఇండియా 11 వ ర్యాంకు సాధించిన మిర్యాలగూడ వాసి నిఖిల్‌రెడ్డి

మిర్యాలగూడ మే 20:–( వార్త మిర్రర్) యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన ఇండియన్ ఫారెస్టు సర్వీస్ (ఐఎఫ్ఎస్) పరీక్షల ఫలితాలు నేడు ప్రకటించగా ఫలితాల్లో నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణానికి చెందిన చాడ నిఖిల్ రెడ్డి 11వ ర్యాంకు సాధించారు. మిర్యాలగూడ పట్టణం వాసవీ కాలనీలో నివసించే చాడ శ్రీనివాస్ రెడ్డి, సునందలు తనయుడు నిఖిల్. 9, 10తరగతులు మిర్యాలగూడలో అభ్యసించి 2012లో పదో తరగతిలో ఏపీలోని గూడవల్లి కేకేఆర్ గౌతం స్కూల్లో, 2014లో చైతన్య జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్, 2018లో న్యూ డిల్లీ ఐఐటిలో చదివి 91 ర్యాంకు సాధించారు. కొన్నాళ్ళు సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేసిన అప్పటి నుండి సివిల్స్ సర్వీస్ పరీక్షలకు సిద్ధమయ్యాడు. ఇటీవల యుపిఎస్సీ నిర్వహించిన సివిల్స్ పరీక్షలలో ఇండియన్ ఫారెస్టు సర్వీస్ 11వ ర్యాంకు సాధించాడు. నిఖిల్ తల్లిదండ్రులు ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పని చేస్తున్నారు. తండ్రి శ్రీనివాస్ రెడ్డి వేములపల్లి మండలం శెట్టిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడు, అదేవిధంగా తల్లి సునంద మిర్యాలగూడ పట్టణం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా, అక్క నల్లగొండ ఆర్ అండ్ బి డివిజన్ లో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా పని చేస్తున్నారు. ఐఎఫ్ఎస్ లో 11వ ర్యాంకు సాధించడం పట్ల ఆనందం, సంతోషాన్ని వ్యక్తం చేశారు.



## బిఎస్పీ శేరిలింగంపల్లి ఇంచార్జిగా శంకరోళ్ల సురేష్ ముదిరాజ్ నియామకం

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : బిఎస్పీ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇంచార్జి గా మియాపూర్, మక్త గ్రామానికి చెందిన శంకరోళ్ల సురేష్ ముదిరాజ్ నియామకం అయినట్లు అయన తెలిపాడు. రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పల్లాటి రాములు చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నట్లు, నాపై నమ్మకం ఉంచి తనకు ఈ బాధ్యతలు అప్పగించిన%శీ%దుకు జిల్లా ఇంచార్జి శ్రీనివాస్ లకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు తెలిపారు. శేరిలింగంపల్లి పల్లి లో పార్టీ నీ పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తానని, అందుకు అందరి సలహాలు, సూచనలు తీసుకొని ముందుకు వెళ్తానని పేర్కొన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం అధ్యక్షులు ఎం. నాగరాజు, కొండాపూర్ డివిజన్ అధ్యక్షులు చిన్న, వై.లక్ష్మి, వై. నాగేశ్వర్ రావు, సురేఖ, బాబూఖాన్ లకు కృతజ్ఞతలు తెలిపారు. అందరం కలిసి కట్టుగా పనిచేస్తూ పార్టీ నియమనిబంధనలకు కట్టుబడి పని చేస్తామని పేర్కొన్నారు.

# బహుజన వామపక్ష కార్మిక సంఘాల జేఏసీఆధ్వర్యంలో ధర్నా..




శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :బహుజన వామ పక్ష కార్మిక సంఘాల జే ఏ సీ ఆధ్వర్యంలో అంజయ్య భవన్ కార్మిక శాఖ రాష్ట్ర కార్యాలయం ముందు భారీ ఎత్తున ధర్నా నిర్వహించారు.నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలి, అసంఘటిత కార్మికులకు కనీస వేతనాలు, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి.తుడుం అనిల్ కుమార్ అధ్యక్షులు పేర్కొన్నారు. 20 మే2025 నాడు బహుజన ,వామ పక్ష కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో 4 లేబర్ కార్డులను రద్దు చేయాలి మరియు అసంఘటిత, సంఘటిత కార్మికులకు కనీస వేతనాలు, సమాన పనికి సమాన వేతనం మరియు అసంఘటిత కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తదితర డిమాండ్లతో తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించి కమిషనర్ కి వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎ.ఐ.సి.టి.యు రాష్ట్ర అధ్యక్షులు తుడుం అనిల్ కుమార్ మాట్లాడుతు భారత బహుజన కార్మిక వర్గానికి రాజ్యాంగం కల్పించిన 44 రక్షణ చట్టాలను రద్దు చేసి కార్మిక వ్యతిరేక యాజమాన్య అనుకూల నాలుగు కోడ్ ల ను తెచ్చిన బిజెపి కేంద్ర ప్రభుత్వం అంబానీ, ఆదాని లాంటి స్వదేశీ, విదేశీ కార్పోరేట్ కంపెనీలకు లాభాల కోసం తెచ్చిన కార్మిక వ్యతిరేక 4 కోడ్ లను రద్దు చేయాలని,పబ్లిక్ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలని, కనీస వేతనాలు మరియు ఉద్యోగ భద్రత, కనీస కార్మిక చట్టాలు అమలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల్లోని ఔట్ సోర్సింగ్,కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని ఆలోపు సుప్రీంకోర్టు తీర్పుననుసరించి కనీస వేతనం రూ 26 అమలు చేయాలని డిమాండ్ చేశారు.అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమం కోసం సమగ్ర రక్షణ చట్టాలను చేయాలని డిమాండ్ చేయాలని,బిజెపి కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, కనీస వేతనం రూ,30,000,అమలు చేయాలని.ఇ.పి,ఎఫ్,పెన్షన్,15000/–ఇవ్వాలని, బీడీ పరిశ్రమ పై కేంద్ర ప్రభుత్వం విధించినా,ఆంక్షలు ,జి,యస్, టీ.కోప్టా చట్టం ను రద్దు చేయాలని, అన్ని రంగాలలో ని పరిశ్రమలలో, ప్రభుత్వ శాఖల్లో ఔట్ సోర్సింగ్ కాంట్రాక్టు కార్మికులను పరిమినెంట్ చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో ఏఐసిటియు రాష్ట్ర నాయకులు కర్ర దానయ్య ,జి.శివాని, ఎం రాజు, నరసింహ,యాదగిరి ,బి.ఎల్.టి.యురాష్ట్ర నాయకులు ,కె.హెచ్.పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కె.చంద్రశేఖర్,బిఎఫ్ టి యు నాయకులు ప్రసాద్,టియుసిఐ రాష్ట్రనాయకులు,ఎఐఎఫ్ టియు ,రాష్ట్ర,నాయకులు, మల్లేష్,రాష్ట్ర, నాయకులు, యకయ్య ,టీ.ఎఫ్ .టీ.యూ,రాష్ట్రఉపాధ్యక్షులు పి.యాదగిరి,టీ.యస్,కే.పి,యస్, రాష్ట్ర అధ్యక్షులు, మైలరం,జంగయ్య, రాష్ట్ర నాయకులు, గ్యార సాలయ్య, యస్ ,ప్రభాకర్, కే,హెచ్,పి, యస్,రాష్ట్ర, నాయకులు, యం,వెంకటయ్య,టీ.వి.వి.యు,తెలంగాణ వ్యవసాయ వృతి దారుల సంఘం,రాష్ట్ర అధ్యక్షులు,డోలక్ యాదగిరి, పి.వి.కే.వి.రాష్ట్ర నాయకులు, శేక్ శావాలి, ఐ.ఎఫ్.టీ.యూ, జాతీయ నాయకులు, సునీత,ప్రగతీ శీల మహిళల సంఘం,రాష్ట్ర నాయకురాలు,మేకల రాజేందర్,గంగా శంకర్,బహుజన మున్సిపల్ యూనియన్, రాష్ట్ర నాయకులు, బి,జగదీష్, యస్, డి,సైయ్యద్,తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక రాష్ట్ర నాయకులు, తదితరులు పాల్గొన్నారు. అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమం కోసం సమగ్ర రక్షణ చట్టాలను చేయాలని డిమాండ్ చేయాలని,బిజెపి కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, కనీస వేతనం రూ,30,000, అమలుచేయాల ని.ఇ,పి,ఎఫ్,పెన్షన్, 15000/–ఇవ్వాలని, బీడీ పరిశ్రమ పై కేంద్ర ప్రభుత్వం విధించినా,ఆంక్షలు ,జి,యస్, టీ,కోప్టా చట్టం ను రద్దు చేయాలని, అన్ని కాస్ట్ లీ , ప్రభుత్వ శాఖల్లో ఔట్ సోర్సింగ్ కార్మికులను పరిమినెంట్ చేయాలని కర్ర దానయ్య ఏఐసిటియు రాష్ట్ర కమిటీ కోశాధికారి డిమాండ్ చేసారు.

# ఈఎస్ఐ డిస్పెన్సరీనీ ఆసుపత్రి స్థాయికి పెంచాలని వినతి పత్రం

## మిర్యాలగూడలో ఈఎస్ఐ కార్డ్ హెూల్డర్స్ 50,000



మిర్యాలగూడ , మే 20:– (వార్త మిర్రర్) మిర్యాలగూడ ఈఎస్ఐ డిస్పెన్సరీనీ ఆసుపత్రి స్థాయికి పెంచాలని, భవనం నిర్మించాలని కోరుతూ బిఆర్ఎస్వి కార్మిక సంఘాలు మంగళవారం వైద్యాధికారి వినతిపత్రం సమర్పించారు.మిర్యాలగూడ ఈఎస్ఐ డిస్పెన్సరీ అక్టోబర్ 23, 2013 న స్థాపించబడినది ఆనాడు కేవలం 5000 కార్డులతో మొదలై పరిసరాల్లో సిమెంట్ ఫ్యాక్టరీలు రైస్ ఇండస్ట్రీస్, ఇతర ఇండస్ట్రియల్, షాపింగ్ మాల్స్ దినదిన అభివృద్ధి చెంది మిర్యాలగూడలో నేడు ఈఎస్ఐ కార్డ్ హెూల్డర్ కార్మికుల సంఖ్య 50వేల వరకు చేశాయన్నారు. మిర్యాలగూడ ఈఎస్ఐ డిస్పెన్సరీ వరంగల్ జాయింట్ డైరెక్టర్ ఆధీనంలో ఉండటంతో ఈఎస్ఐ అవసరమైన మెడిసిన్స్ జాయింట్ డైరెక్టర్ ఆదేశాలతో అందించబడుతున్నాయన్నారు. గత సంవత్సర కాలం నుంచి ప్యానల్ హాస్పిటల్స్ కి రెన్యువల్ చేయక పానెల్ హాస్పిటల్ అందుబాటులోకి రావటం లేదన్నారు. దీంతో హాలియా, సూర్యాపేట, దామరచర్ల లో ఉన్న ప్యానల్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో పనిచేసే కార్మికులు చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. చిన్నచిన్న వైద్య అవసరాలకు కూడా సూర్యాపేట, హాలియా, సాగర్, దేవరకొండ సుదూర ప్రాంతాల నుంచి మిర్యాలగూడ డిస్పెన్సరీకి వచ్చి చికిత్స చేయించుకుని మందులు తీసుకొని వెళ్లే పరిస్థితి ఏర్పడిందన్నారు. మరి ఈఎస్ఐ డిస్పెన్సరీలో గత 8 నెలల నుండి కనీస గ్యాస్, బిపి, షుగర్ మందులు కూడా అందుబాటులో లేక చాలామంది కార్మికులు అందుబాటులో లేని మందులను బయట డబ్బులు పెట్టి కొనుక్కునే పరిస్థితి ఏర్పడి చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ఐపీ హాస్పిటల్లో వారు ఎమర్జెన్సీ సమయంలో వెళితే వారు చిన్నచిన్న సర్జరీలకు కూడా టెస్టుల పేరుతో అవసరమైన సర్జరీలకు వేల రూపాయలు ఫీజులు దండుకుంటున్నారు. ఇలా కార్మికుడు అన్ని రకాలుగా కేంద్ర ప్రభుత్వానికి డబ్బులు చెల్లించి ఈఎస్ఐ సదుపాయాలున్న ఐపీ, ఒపీ హాస్పిటల్లకు వెళ్తే అక్కడ ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి వల్ల కార్మికులు మానసికంగా ఆర్థికంగా చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. 50 వేల ఈఎస్ఐ కార్డులున్న మిర్యాలగూడ ఈఎస్ఐ డిస్పెన్సరిని డయాగ్నస్టిస్ సెంటర్ గా మార్చాలన్నారు. సుదూర ప్రాంతాల వారికి ఆయా ప్రాంతాల్లో అందుబాటులో ఉన్న మంచి హాస్పిటల్లను ఈఎస్ఐ పానెల్ హాస్పిటల్ లుగా అవకాశం కల్పించాలన్నారు. ఈఎస్ఐ ఐపి హాస్పిటల్లలో ప్రవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలు కల్పిస్తున్న క్యాష్ లెస్ సౌకర్యాన్ని కల్పించాలని కోరారు. కార్యక్రమంలో హ్యూమన్ రైట్ ప్రొటెక్షన్ వెల్ఫేర్ అవేర్నెస్ ఆర్గనైజేషన్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మొహమ్మద్ నాజర్ అలీ మీర్జా, రైస్ మిల్లర్స్ డ్రైవర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పట్టెం శ్రీనివాస్, సెక్రటరీ అహ్మద్ పాషా, హెచ్ఆర్పిడబ్లుఎఓ జిల్లా ఉపాధ్యక్షులు నజీర్, దశరథ, లక్ష్మీనారాయణ, మహమూద్, సుధాకర్, భూపతిరావు, వెంకట్రావు, నాగరాజు, లక్ష్మణ్, రైస్ మిల్ డ్రైవర్స్, వర్కర్స్ పాల్గొన్నారు

# వీ హబ్ తో గీతం అవగాహనా ఒప్పందం



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : తెలంగాణ ప్రభుత్వం మహిళా వ్యవస్థాపకుల కోసం నెలకొల్పిన వీ హబ్ తో గీతం డీమ్డ్ విశ్వవిద్యాయం ఒక అవగాహనా ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ర్యాంప్ (ర్యాంప్ – సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థల పనితీరును పెంచి, వాటిని వేగవంతం చేయడం) చొరవను ఘనంగా ప్రారంభించిన సందర్భంగా ఈ అవగాహన కుదరడం విశేషం. ఈ సహకారం మహిళలు నడిపే సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలను (ఎంఎస్ఎంఈలు) ముందుకు తీసుకెళ్లడంలో, ఈ ప్రాంతం అంతటా వారి వృద్ధిని వేగవంతం చేయడంలో ఒక కీలకమైన ముందడుగును సూచిస్తోంది. మహిళా వ్యవస్థాపకులకు వారి వెంచర్లను వృద్ధి చేసుకోవడానికి అవసరమైన వనరులు, మార్గదర్శనం, అందుకు అనుగుణమైన వాతావరణాన్ని పెంపొందించే లక్ష్యంతో ఉమెన్ యాక్సిలరేషన్ ప్రోగ్రామ్ కింద ఈ భాగస్వామ్యాన్ని ప్రారంభించారు. గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్, హైదరాబాద్ యొక్క ఆవిష్కరణ, వ్యవస్థాపక కేంద్రమైన వెంచర్ డెవలప్ మెంట్ సెంటర్ (వీడీసీ) దీనిని నిర్వహించనున్నది.ఈ అవగాహనా ఒప్పందంపై గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డైరెక్టర్ డాక్టర్ దివ్య కృతి గుప్తా, వీ హబ్ డైరెక్టర్ (సామాజిక ప్రభావం, వ్యవస్థాపకత) జాహిద్ అఖ్తర్ షేక్ లు సంతకాలు చేశారు. వీడీసీ డిప్యూటీ డైరెక్టర్ ఫక్రుద్దీన్ షేక్ ఈ కార్యక్రమాన్ని అమలు చేయడంలో కీలక కార్యాచరణ పోషించడమే గాక, వ్యవస్థాపక పర్యావరణ వ్యవస్థలను పెంపొందించడంలో గీతం చురుకైన పాత్రను పునరుద్ఘాటిస్తారు.ఈ కార్యక్రమంలో వీ హబ్ సీఈవో పి.సీత, వీడీసీ కోచ్ లు, ఈ–క్లబ్ సభ్యులు, అధ్యాపకులు, విభాగాధిపతులు, బీబీఏ విద్యార్థి వాలంటీర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. వీ హబ్, తెలంగాణ ప్రభుత్వంతో ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం విద్య, వ్యవస్థాపకత, సహకారం ద్వారా సమ్మిళిత, వినూత్న, స్థిరమైన వృద్ధిని పెంపొందించడంలో గీతం నిబద్ధతను ప్రతిబింబిస్తుంది.



## ముస్లిం మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ

కల్వకుర్తి మే 20 వార్త మిర్రర్ ప్రతినిధి:– కల్వకుర్తి మండలంలోని మార్కండేయ ఫంక్షన్ హాల్ (పద్మశాలి భవనం) లో ఇందిరమ్మ మైనారిటీ మహిళా శక్తి పథకం కింద పేద ముస్లిం మహిళలకు ఉచిత కుట్టు మిషన్లు 150 పంపిణీ నాగర్ కర్నూల్ జిల్లా ఎంపీ మల్లు రవి, స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డిచేతుల మీదగా పంపిణీ చేయడం జరిగింది. ముస్లిం మహిళాలు వారికి ఘన స్వాగతం పలికారు. ఈ సభను ఉద్దేశించి .. పేద ముస్లిం మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లను పంపిణీ చేయడం ఎంతో సంతోషించదగిన విషయమని ఇవే కాకుండా ఇంకా వీలైనంత తొందరలోనే మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేసి వారి ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం మహిళలకు చేసింది ఏమీ లేదని కానీ రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ బోర్డ్ సభ్యులు బాలాజీ సింగ్, రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్ల కొత్వాల్,బృంగి ఆనంద్, పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, వెల్దండ మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి, జిల్లెల్ల మాజీ సర్పంచ్ రాములు, కౌన్సిలర్ లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.




## విత్తనాల ధరలు తగ్గించాలంటూ రైతుల ధర్నా

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 20: జిలుగు, జనుము విత్తనాల ధరలు విపరీతంగా పెరిగిన నేపథ్యంలో, విత్తనాల ధరలను తగ్గించాలని కోరుతూ జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) కార్యాలయం ఎదుట మంగళవారం పెద్ద ఎత్తున రైతులు ధర్నా చేపట్టారు. వర్షాకాల సాగు ప్రారంభానికి సమయం సమీపిస్తున్నా, విత్తనాల ధరలు భారంగా మారాయంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతు నాయకుడు తురగ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ వర్షాకాలం సాగుకు తగిన విత్తనాలు కొనుగోలు చేయడం తప్పనిసరని, కానీ మార్కెట్లో ధరలు భారీగా పెరిగిపోవడం వల్ల మేము నష్టాల్లోకి వెళ్తున్నామని, ప్రభుత్వం తక్షణమే స్పందించి ధరలు తగ్గించేలా చర్యలు తీసుకోవాలి" అని డిమాండ్ చేశారు. ధర్నాలో పాల్గొన్న రైతులు రోడ్డుపై కూర్చొని నినాదాలు చేశారు. దీంతో కొంతసేపు రాకపోకలు నిలిచిపోయాయి. అనంతరం రైతులు మాట్లాడుతూ, "జిలుగు, జనుము విత్తనాల ధరలు మరీ ఎక్కువగా ఉన్నాయని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి, రైతులను ఆదుకోవాలి"అని కోరారు. సంఘటన స్థలానికి వచ్చిన రాయికల్ ఎస్సై సుధీర్ రావు, ఏవో ముక్తేశ్వర్ రైతులతో చర్చించి, ధర్నాను విరమింపజేశారు. అనంతరం రైతులు వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు ఏనుగు మల్లారెడ్డి కి, ఏవో కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు కుర్మ మల్లారెడ్డి, సుతారి తిరుపతి, నరేందర్ రెడ్డి, భూమేష్, సంజీవ్, రాజు, మహేందర్, ప్రేమ్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## వయ్యారి చిత్రం






### ఆర్ముగ్‌కుమార్ ఆదుకోవడంతోనే

## ఈ స్థాయిలో ఉన్నా

తమిళ స్టార్ హీరో విజయ్ సేతుపతి గురించి ప్రత్యేకించి చెప్పక్కర్లేదు. విలక్షణ నటుడిగా అన్ని భాషల్లోనూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. హీరోగా మాత్రమే కాకుండా ఎలాంటి పాత్ర అయిన పడించగల సతా ఉన్నవాడు. ముఖ్యంగా విలన్‌గా విజయ్ యాక్టింగ్‌కి విపరీతమైనా ఫ్యాన్ ఫాలోయింద్ ఉంది. ప్రస్తుతం 'ఏస్'సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్న విజయ్ తాజాగా ఆయన ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్ తొలి రోజుల్ని గుర్తుచేసుకున్నారు. విజయ్ మాట్లాడుతూ.. ' కెరీర్ ఆరంభంలో అవకాశాల కోసం ఎదురు చూస్తున్న తరుణంలో 'వర్ణం' అనే సినిమాకు ఆడిషన్‌కు వెళ్లాను. తీరా అక్కడికి వెళ్లాక సీన్ చెప్పి డైలాగులు కూడా నన్నే రాసుకొని నటించమన్నారు. అప్పుడే తెలుసుకున్న నేను డైలాగులు కూడా రాయగలనని. ఆర్ముగ కుమార్ ఆ టీమ్‌కు నా పేరు సజెస్ట్ చేశారు. అలా ఆ సినిమాలో అవకాశం వచ్చింది. అలాగే క్లాసిక్ మూవీ '96'లో నేను నటించడానికి కూడా ఆయనే కారణం. 'ఒకసారి ఈ సినిమాకు విజయ్ సేతుపతి ఆడిషన్ తీసుకోండి. పాత్రకు సరిపోడు అనుకుంటే తిరస్కరించండి' అని ఆర్ముగ కుమార్ '96' టీమ్‌కు చెప్పారు. మనం అంటూ ఒక స్థాయి వచ్చాక ఎవరైనా సహాయం చేయడానికి ముందుంటారు. కానీ మనం ఎవరో తెలియనప్పుడు కూడా సహాయం చేయడం గొప్ప. ఆ సాయం చీకటితో నిండిన ఇంట్లో దీపం వెలిగించడం లాంటింది. అలా నా జీవితంలో ఆ దీపాన్ని వెలిగించిన మనిషి ఆర్ముగ కుమార్. అతడికి ఎప్పటికీ రుణపడి ఉంటాను' అని విజయ్ సేతుపతి అన్నారు.

## బాలనటుడు భరత్‌కు మాతృవియోగం

టాలీవుడ్ నటుడు, చైల్డ్ ఆర్టిస్ట్ మాస్టర్ భరత్ ఇంట విషాదం నెలకొంది. ఆయన తల్లి కమలహాసిని ఆదివారం రాత్రి చెన్నైలో గుండెపోటుతో మరణించారు. ఆమె అకాల మరణంతో భరత్ తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యాడు. ఈ విషయాన్ని కుటంబ సభ్యులు సోషల్ మీడియా వేదికగా తెలిపారు. ఈ నేపథ్యంలో సినీ ప్రముఖులు, సన్నిహితులు ఆయనకు ఫోన్ చేసి ధైర్యం చెబుతున్నారు. బాల నటుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న భరత్.. ప్రస్తుతం పలు చిత్రాల్లో కీలక పాత్రల్లో నటిస్తూ మెప్పిస్తున్నారు. తెలుగులో అంజి సినిమాతో కెరీర్ ప్రారంభించాడు. రెడీ, ఢీ, దూకుడు, హ్యాపీ, దేనికైనా రెడీ ఇలా తెలుగు, తమిళ భాషల్లో వందకుపైగా సినిమాల్లో నడించాడు. రెడీ, బిందాస్ సినిమాల్లో నటనకుగాను నంది అవార్డులు అందుకున్నాడు.



## కృష్ణ కుటుంబం నుంచి మరో నటుడు

### తెరంగేట్రానికి సిద్ధంగా రమేశ్ బాబు తనయుడు జయకృష్ణ



సూపర్ స్టార్ కృష్ణ కుటుంబం నుంచి మరో నటుడు అరంగేట్రం చేయబోతున్నాడు. పెద్ద కుమారుడు, రమేష్‌బాబు తనయుడు జయకృష్ణ హీరోగా పరిచయం కానున్నారని, గత కొంతకాలంగా వార్తలు చక్కర్లు కొడుతున్న విషయం తెలిసిందే. తాజాగా సోషల్ మీడియాలో జయకృష్ణకు సంబంధించిన ఓ ఫొటో షూట్ బయటకు రావడంతో ఆ వార్తలకు మరింత బలం చేకూరింది. బ్లాక్‌సూట్‌లో మెస్మరైజింగ్‌లో లుక్‌లో కనిపించిన ఫొటోలు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. కాగా జయకృష్ణ లండన్‌లో నటనలో ప్రొఫెషనల్ ట్రైనింగ్ తీసుకున్నాడు. అయితే తాజాగా జయకృష్ణను తెలుగు చిత్రసీమలో ఆవిష్కరించేందుకు దర్శకుడు సిద్ధం అయ్యాడు. ఆర్ఎక్స్ 100', 'మంగళవారం' లాంటి చిత్రాలతో బోల్డ్ డైరెక్టర్‌గా గుర్తింపు తెచ్చుకున్న అజయ్ భూపతి దర్శకత్వం జయకృష్ణ ఎంట్రీ ఇవ్వనున్నట్లు సమాచారం. వైజయంతీ మూవీస్, ఆనంది ఆర్ట్స్ ఈ ప్రాజెక్ట్‌ను సంయుక్తంగా నిర్మించనున్నాయి. అంటే ఈ భారీ ప్రాజెక్ట్‌ను ఇద్దరు ప్రముఖ నిర్మాతలు సంయుక్తంగా నిర్మించనున్నారని తెలుస్తోంది. అయితే అజయ్ భూపతి మాత్రం ప్రస్తుతం 'మంగళవారం 2'తో బిజీగా ఉన్నప్పటికీ, జయకృష్ణ డెబ్యూ సినిమాను కూడా త్వరలో సెట్స్‌పైకి తీసుకెళ్లే ఆలోచనలో ఉన్నాడట. కాగా ఈ సినిమా కథ యాక్షన్, ఎమోషన్ తో యువతను ఆకర్షించేలా ఉంటుందని అంటున్నారు. అంతే కాదు మహేష్ బాబు ఈ ప్రాజెక్ట్‌ను దగ్గరుండి చూస్తూ, కొన్ని నిర్మాణ అంశాల్లో కీలక సలహాలు ఇస్తున్నాడని సమాచారం.

## త్వరలోనే నంది అవార్డుల పునరుద్దరణ: కందుల దుర్గేశ్



ఆంధ్రప్రదేశ్‌లో రాబోయే రోజుల్లో సినిమా పరిశ్రమ అభివృదంది కోసం అవసరమైన ప్రణాళికలు సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నేతృత్వంలో రచిస్తున్నామని ఏపీ పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. భైరవం ట్రైలర్ విడుదల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా దుర్గేశ్ మాట్లాడుతూ.. ఏపీలో అద్భుతమైన అందాలున్నాయి. ఇక్కడ సినిమా షూటింగ్‌లు జరుగుతున్నాయి. ఇంకా మౌలిక సదుపాయాలను అభివృద్ధి చెందాల్సి ఉంది. దానికి సంబంధించి స్టూడియోల నిర్మాణం, డబ్బింగ్, రీరికార్డింగ్ థియేటర్లు నిర్మించడానికి అవసరమైన మద్దతు ఇవ్వడానికి పాలసీ తెచ్చే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. రాబోయే రోజుల్లో హైదరాబాద్ మాదిరిగానే విశాఖపట్నం అభివృద్ధి చేస్తాం అని అన్నారు. చాలాకాలంగా మూలన పడిపోయిన నంది అవార్డులను పునరుద్ధరిస్తాం. అతి తర్వలో ఆ అవార్డులకు సంబంధించి ప్రకటన ఇస్తాం.



## మహాభారతంలో కృష్ణుడి పాత్రచేయాలని ఉంది

జూనియర్ ఎన్టీఆర్ పెద్ద ప్రాజెక్టులతో ఫుల్ బిజీగా ఉన్నాడు. దేవర మూవీతో మంచి హిట్ అందుకున్న ఆయన.. ఇప్పుడు ప్రశాంత్ నీల్ డైరెక్షన్ లో భారీ సినిమా చేస్తున్నాడు. డ్రాగన్ అనే పేరు పరిశీలనలో ఉంది. ప్రస్తుతానికి షూటింగ్ జరుగుతోంది. తర్వాత దేవర2, ఆ తర్వాత నెల్సన్ తో మూవీ ఉండొచ్చు. ఎన్టీఆర్ అంటే నటనకు మారుపేరు. ఎలాంటి పాత్రలో అయినా ఒదిగిపోవడం ఆయనకు చాలా సులువు. ఎన్టీఆర్ నటనను ఎంతో మంది డైరెక్టర్లు మెచ్చుకున్నారు. ఇప్పటికే ఎన్నో వైవిధ్య భరితమైన పాత్రల్లో నటించి మెప్పించాడు ఎన్టీఆర్. అలాంటి నటన కనబరిచే ఎన్టీఆర్ డ్రీమ్ రోల్ ఏంటో చాలా మందికి తెలియదు. ఎన్టీఆర్ కు ఉన్న ఒకే ఒక్క డ్రీమ్ రోల్ మహాభారతంలో కృష్ణుడి పాత్ర చేయడం. ఆ విషయంలో గతంలో కూడా బయటపెట్టాడు ఎన్టీఆర్. దర్శక ధీరుడు రాజమౌళి మహాభారతం సినిమాను తీస్తానని గతంలోనే ప్రకటించాడు. కాకపోతే దానికి చాలా సమయం పడుతుందన్నాడు. ఒకవేళ జక్కన్న ఈ మూవీ తీస్తే అందులో ఎన్టీఆర్ డ్రీమ్ రోల్ లో నటిస్తాడేమో చూడాలి. ప్రస్తుతానికి ప్రశాంత్ నీల్ సినిమాతో ఫుల్ బిజీగా గడిపేస్తున్నాడు జూనియర్. మొన్ననే త్రిబుల్ ఆర్ కాన్సర్ట్ లో పాల్గొని వచ్చాడు. ఇప్పుడు కర్ణాటకలో డ్రాగన్ షూటింగ్ లో పాల్గొంటున్నాడు.



## రాజ్‌సమంతల వ్యవహారం

### ఆసక్తి రేపుతోన్న రాజ్ భార్య పోస్ట్

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత గురించి రోజుకో న్యూస్ వైరల్ అవుతూనే ఉంది. మూవీస్ విషయం పక్కన పెడితే ఎక్కువగా తన వ్యక్తిగత విషయాలు ఏదో ఓ రూమర్ వినిపిస్తూనే ఉన్నాయి. ఇక సామ్ రెండో పెళ్లికి సిద్ధమైనట్లు, దర్శకుడు రాజ్ నిడిమోరుతో ఆమె ప్రేమలో పడిందని, గత కొంతకాలంగా ఇద్దరూ డేటింగ్ చేస్తున్నారంటూ బాలీవుడ్, టాలీవుడ్ మీడియాలో వరుస వార్తలు ప్రచారం అవుతున్నాయి. సమంత ఎక్కడ ఉంటే అక్కడ రాజ్ ఉ ంటున్నాడు.దీంతో నెట్టింట ఎక్కడ చూసినా వీరిద్దరి గురించే విపరీతంగా చర్చ నడుస్తోంది. ఈ రూమర్స్‌పై సమంతగానీ, రాజ్ గానీ ప్రత్యక్షంగా స్పందించలేదు.కానీ రాజ్ నిడిమోరు భార్య శ్యామలి దే పెడుతున్న పోస్టులు చర్చకు దారితీస్తున్నాయి. తాజాగా ఆమె పెట్టిన ఓ పోస్ట్ నెట్టింట వైరల్ అవుతోంది. 'మంచి కర్మను సృష్టించండి. ప్రజలకు సాయం చేయండి. అందరితో న్యాయంగా వ్యవహరించండి' అంటూ ఇన్‌స్టా స్టోరీస్‌లో పోస్టు పెట్టింది. అంతకు ముందు 'నా గురించి మాట్లాడేవారికి.. నా తరఫున మాట్లాడేవారికి.. నేను చెప్పేది వినేవారికి.. నా గురించి వార్తలు వినేవారికి.. నా గురించి రాసే వారికి.. నా కోసం ఆలోచించేవారందరికీ దేవుడు ఆశీర్వాదం, ప్రేమ ఉ ండాలని కోరుకుంటున్నా' అనే పోస్ట్‌ను ఆమె షేర్ చేసింది. మొన్నటి వరకు సోషల్ మీడియాలో యాక్టివ్‌గా లేని శ్యామలి, సామ్‌రాజ్ డేటింగ్ రూమర్స్ మొదలైనకానుండే సడన్ గా పోస్టులు పెడుతుంది. దీంతో ఆమె వీరిద్దరిని ఉదేశించే పెడుతున్నట్లుగా కామెంట్స్ వినిపిస్తున్నాయి.